# చెన్నై సూపర్ షో

## ఢిల్లీ ముందు 223 రన్స్ టార్గెట్



న్యూఢిల్లీ,మే20(సమ సమాజం): చావో రేవో తేల్చుకోవాల్సిన మ్యాచులో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లు దుమ్ము రేపారు. ఢిల్లీ బౌలర్లను చితక్కొడుతూ భారీ స్కోరు సాధించారు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 223 పరుగుల భారీ స్కోరు సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైకి ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్, డివాన్ కాన్వే అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. సిక్సులు ఫోర్లతో స్టేడియాన్ని హోరెత్తించారు. ఎడాపెడా బౌలర్లను బాదారు. వీరిద్దరు పోటీ పడి పరుగులు సాధించడంతో..ఢిల్లీ బౌలర్లు చూస్తూ ఉండిపోయారు. ఇదే క్రమంలో తొలి వికెట్‌కి 141 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఇదే క్రమంలో గైక్వాడ్, కాన్వే ఇద్దరు హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. గైక్వాడ్ 50 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లతో 79 పరుగులు చేయగా..కాన్వే 52 బంతుల్లో 3 సిక్సర్లు, 11 ఫోర్లతో 87 పరుగులు సాధించారు. అయితే 141 పరుగుల వద్ద గైక్వాడ్ను సకారియా ఔట్ చేశాడు. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన దుబే ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. కేవలం 9 బంతుల్లో 3 సిక్సర్లతో 22 పరుగులు చేశాడు. జోరుమీదున్న దుబేను ఖలీల్ అహ్మద్ పెవీలియన్ చేర్చాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే కాన్వే (87)ను నోర్ట్జే ఖాతాలో వేసుకున్నాడు. చివర్లో జడేజా 7 బంతుల్లో 1 సిక్స్, 3 ఫోర్లు, ధోని (5) పరుగులు చేయడంతో చెన్నై 20 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి 223 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఢిల్లీ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, నోర్ట్జే, సకారియా తలా ఓ వికెట్ పడగొట్టారు.

# గెలవాల్సిన మ్యాచ్‌లో చెమటోడ్చిన రాజస్థాన్

## పంజాబ్‌ను ఓడించడంతో ప్లే ఆఫ్ ఆశలు సజీవం



ధర్మశాల,మే20(సమాసమాజం): ప్లే ఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ జూలు విదిల్చింది. ఛేజింగ్‌లో దేవదత్ పడిక్కల్ (30 బాల్స్‌లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 51), యశస్వి జైస్వాల్ (36 బాల్స్‌లో 8 ఫోర్లతో 50), హెట్‌మయర్ (28 బాల్స్‌లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 46) చెలరేగడంతో.. శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో రాయల్స్ 4 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్‌పై గెలిచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 187/5 స్కోరు చేసింది. సామ్ కరన్ (31 బాల్స్‌లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 49 నాటౌట్), జితేష్ శర్మ (28 బాల్స్‌లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), షారూక్ ఖాన్ (23 బాల్స్‌లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41 నాటౌట్) రాణించారు. తర్వాత రాజస్తాన్ 19.4 ఓవర్లలో 189/6 స్కోరు చేసింది. దేవదత్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. తాజా విజయంతో 14 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచిన రాయల్స్ నాకౌట్ రేసులోనే ఉంది. ఒకవేళ ఆర్‌సీబీ తన ఆఖరి మ్యాచ్‌లో ఆరు రన్స్ లేదా అంతకంటే ఎక్కువ తేడాతో ఓడితే అప్పుడు రాజస్తాన్‌కు నాకౌట్ బెర్త్ దక్కే చాన్స్ ఉంది. పంజాబ్ టాప్ ఆర్డర్ ఫెయిలైనా, మిడిలార్డర్ బాగా ఆడింది. స్టార్టింగ్‌లో రాయల్స్ పేసర్లు బౌల్ట్ (1/35), సైనీ (3/40) స్వింగ్‌తో దెబ్బకొట్టారు. ఇన్నింగ్స్ రెండో బాల్‌కే ప్రభుసిమ్రన్ సింగ్ (2), తర్వాత అతర్వ తైడ్ (19), శిఖర్ ధవన్ (17), లివింగ్‌స్టోన్ (9) వరుస విరామాల్లో వెనుదిరిగారు. దీంతో 50 రన్స్‌కే 4 కీలక వికెట్లు కోల్పోయింది. ఈ దశలో కరన్, జితేష్ నిలకడగా ఆడారు. 10వ ఓవర్‌లో రెండు సిక్స్‌లు కొట్టిన జితేష్ స్కోరును 78/4కు పెంచాడు. 13 ఓవర్లలో స్కోరు 100కు చేరింది. 14వ ఓవర్‌లో 4, 6, 4 కొట్టిన జితేష్ ఐదో బాల్‌కు ఔట్‌కావడంతో ఐదో వికెట్‌కు 64 రన్స్ పార్ట్‌నర్‌షిప్ ముగిసింది. ఈ టైమ్‌లో షారూక్, కరన్ స్ట్రయిక్ రొటేట్ చేశారు. 19వ ఓవర్‌లో 6, 6, 6, 4తో 28 రన్స్, లాస్ట్ ఓవర్‌లో 4, 6, 4తో 18 రన్స్ దంచారు. లాస్ట్ 6 ఓవర్లలో ఈ ఇద్దరు73 రన్స్ జత చేశారు. చేజింగ్‌లో యశస్వి, దేవదత్ అదరగొట్టారు. రెండో ఓవర్‌లో బట్లర్ (0) డకౌటైనా, ఈ ఇద్దరు బౌండ్రీల వర్షం కురిపించారు. రబాడ (2/40) బౌలింగ్‌లో రెండు సిక్సర్లతో పడిక్కల్ జోరు పెంచడంతో పవర్‌ప్లేలో రాయల్స్ 57/1 స్కోరు చేసింది. రెండో ఎండ్‌లో జైస్వాల్ కూడా ఫోర్లతో ఆకట్టుకున్నాడు. 10వ ఓవర్‌లో పడిక్కల్ మూడో సిక్స్‌తో 29 బాల్స్‌లోనే హాఫ్ సెంచరీ చేశాడు. కానీ ఐదో బాల్‌కు పడిక్కల్ ఔట్‌కావడంతో రెండో వికెట్‌కు 73 రన్స్ పార్ట్‌నర్‌షిప్స్ ముగిసింది. సరిగ్గా ఐదు బాల్స్ తర్వాత శాంసన్ (2) వెనుదిరగడంతో రాయల్స్ స్కోరు 90/3గా మారింది. ఇక్కడి నుంచి హెట్‌మయర్ జోరందుకున్నాడు. వరుస ఓవర్లలో 3 సిక్సర్లు, 4 బాదాడు. మధ్యలో 2 ఫోర్లు కొట్టిన యశస్వి 15వ ఓవర్‌లో వికెట్ ఇచ్చుకున్నాడు. నాలుగో వికెట్‌కు 47 రన్స్ భాగస్వామ్యం బ్రేక్ అయ్యింది. గెలవాలంటే 30 బాల్స్‌లో 47 రన్స్ చేయాల్సిన దశలో రియాన్ పరాగ్ (20) 4, 6, 6, హెట్‌మయర్ 4, 4, 4 కొట్టి ఔటయ్యారు. ఇక లాస్ట్ ఓవర్‌లో 9 రన్స్ కావాల్సి ఉండగా ధ్రువ్ జురెల్ (10 నాటౌట్) సిక్స్‌తో విక్టరీ అందించాడు.

# చెన్నై సూపర్ విక్టరీ..ప్లే ఆఫ్‌లోకి ఎంటర్

## 70 పరుగల తేడాతో ఢిల్లీపై విజయం


## వార్నర్ ఒంటరి పోరాటం వృథా



న్యూఢిల్లీ,మే20(సమ సమాజం): చావో రేవో తేల్చుకోవాల్సిన మ్యాచులో చెన్నై సూపర్ కింగ్స్ అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ పై 70 పరుగుల తేడాతో గెలుపొంది ప్లేఆఫ్ కు చేరుకుంది. 14 మ్యాచుల్లో 8 విజయాలతో 17 పాయింట్లు సాధించిన ధోనిసేన..ప్లేఆఫ్ లో అడుగుపెట్టింది. కెప్టెన్ వార్నర్ (86) ఒంటరి పోరాటం చేసినా ..జట్టును గెలిపించలేకోపోయాడు. 224 పరుగుల టా÷-గ్గ్÷ట్ తో బరిలోకి దిగిన ఢిల్లీ ఆరంభంలోనే వికెట్ కోల్పోయింది. 5 పరుగుల వద్ద పృథ్వీ షా తుషార్ దేశ్ పాండే బౌలింగ్ లో వెనుదిరిగాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే సాల్ట్ (3)ను దీపక్ చాహర్ ఔట్ చేశాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రోసోను చాహర్ బౌల్డ్ చేయడంతో ఢిల్లీ 26 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. సమయంలో కెప్టెన్ వార్నర్ జట్టును ఆదుకున్నాడు. యశ్ దుల్(13), అక్షర్ పటేల్ (18) తో కలిసి మోస్తరు భాగస్వామ్యాలను నమోదు చేశారు. అయితే స్వల్ప వ్యవధిలో యశ్ ధుల్, అక్షర్ పటేల్ ఔటడంతో ఢిల్లీ 105 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత కూడా వరుసగా వికెట్లు కోల్పోతూ వచ్చింది. ఓ వైపు వికెట్లు కోల్పోతున్నా..వార్నర్ ఒంటరి పోరాటం చేశాడు. ఇదే క్రమంలో 58 బంతుల్లో 5 సిక్సులు, 7 ఫోర్లతో 86 పరుగులు సాధించాడు. అయితే 18ఓవర్లలో ఔటయ్యాడు. అప్పటికే ఢిల్లీ ఓటమి ఖాయమైంది. చివరకు ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 పరుగులే చేసి ఓడిపోయింది. చెన్నై బౌలర్లలో దీపక్ చాహర్ 3 వికెట్లు, మహేష్ తీక్షణ, పతిరణ 2 వికెట్లు చొప్పున పడగొట్టారు. తుషార్ దేశ్ పాండే, జడేజాకు ఒక్కో వికెట్ దక్కింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 223 పరుగుల భారీ స్కోరు సాధించింది. చెన్నైకి ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్, డివాన్ కాన్వే అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. సిక్సులు ఫోర్లతో స్టేడియాన్ని హోరెత్తించారు. ఎడాపెడా బౌలర్లను బాదారు. వీరిద్దరు పోటీ పడి పరుగులు సాధించడంతో..ఢిల్లీ బౌలర్లు చూస్తూ ఉండిపోయారు. ఇదే క్రమంలో తొలి వికెట్‌కి 141 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. దే క్రమంలో గైక్వాడ్, కాన్వే ఇద్దరు హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. గైక్వాడ్ 50 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లతో 79 పరుగులు చేయగా..కాన్వే 52 బంతుల్లో 3 సిక్సర్లు, 11 ఫోర్లతో 87 పరుగులు సాధించారు. అయితే 141 పరుగుల వద్ద గైక్వాడ్ ను సకారియా ఔట్ చేశాడు. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన దుబే ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. కేవలం 9 బంతుల్లో 3 సిక్సర్లతో 22 పరుగులు చేశాడు. జోరుమీదున్న దుబేను ఖలీల్ అహ్మద్ పెవీలియన్ చేర్చాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే కాన్వే (87)ను నోర్ట్జే ఖాతాలో వేసుకున్నాడు. చివర్లో జడేజా 7 బంతుల్లో 1 సిక్స్, 3 ఫోర్లు, ధోని (5) పరుగులు చేయడంతో చెన్నై 20 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి 223 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఢిల్లీ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, నోర్ట్జే, సకారియా తలా ఓ వికెట్ పడగొట్టారు.





# ఆదిపురుష్ నుంచి సాంగ్ విడుదల




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న ఇండియాస్ మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'ఆదిపురుష్'.రామాయణ గాథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా నుండి జై శ్రీరామ్ ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేశారు మేకర్స్. బాలీవుడ్ సంగీత ద్వయం అజయ్-అతుల్ స్వరపరిచిన ఈ పాట అద్భుతంగా ఉంది. విజువల్స్ తో పాటు సాంగ్ వింటుంటే రోమాలు నిక్కబొడుచుకుంటున్నాయి. ఇక శ్రీరాముడిగా ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్ అయితే నెక్స్ట్ లెవల్. పాట ప్రారంభంలో 'ఎవరు ఎదురురాగలరు మీ దారికి, ఎవరికుంది ఆ అధికారం...' అంటూ ప్రభాస్ చేసిన డైలాగ్స్ ఐతే పీక్స్ లో ఉన్నాయి. ఇక సినిమా నుండి విడుదలవుతున్న ఒక్కో అప్డేట్ ప్రేక్షకులలో ఆతృతను పెంచేస్తోంది. ఎప్పుడెప్పుడు సినిమా విడుదలవుతుందా అంటూ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు ఆడియన్స్. బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో ప్రభాస్ రాముడిగా కనిపించనుండగా.. కృతి సనన్ సీతగా నటిస్తోంది. మరి ఈ సినిమా విడుదల తరువాత ఎన్ని రికార్డ్స్ క్రియేట్ చేయనుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# ఎన్టీఆర్ దేవర ఫస్ట్ లుక్ విడుదల

## ఎన్టీఆర్‌ను విష్ చేసిన హృత్రిక్



మే20న జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు. అతని సినిమా 'దేవర' ఫస్ట్ లుక్ విడుదల అయింది. అతని పాత సినిమా, అప్పట్లో ఇండస్ట్రీ హిట్ అయిన 'సింహాద్రి' 1200 స్క్రీన్ లలో ప్రపంచం అంతటా ఈరోజు విడుదల అయింది. మొత్తం సాంఘీక మాధ్యమాల్లో, ఇంటర్నెట్ లో ఎన్టీఆర్ వైరల్ అవుతున్నాడు. తెలుగు చలన చిత్ర సీమ నుండి చాలామంది ప్రముఖులు ఈరోజు ఎన్టీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షురాలు తెలిపారు. ఇవన్నీ ఇలా ఉంటే, బాలీవుడ్ హార్ట్ త్రాబ్ హృతిక్ రోషన్ కూడా ఎన్టీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం విశేషం. అదీ కాకుండా అతను తెలుగులో చెప్పడం ఇంకా పెద్ద విశేషం. మన తెలుగు నటుడుకి ఒక అగశ్రేణి హిందీ నటుడు తెలుగులో శుభాకాంక్షలు చెప్పాడు అంటే, ఎన్టీఆర్ పాపులారిటీ ఎంతలా పెరిగిందో అని అందరూ అనుకుంటున్నారు. ఎందుకంటే త్వరలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ లు త్వరలో ఒక బాలీవుడ్ సినిమా చేస్తున్నారు. ఇది ఒక యాక్షన్ సినిమా, ఇది ఎన్టీఆర్ కి బాలీవుడ్ డెబ్యూ కూడా అవుతుంది. అయాన్ ముఖర్జీ దీనికి దర్శకుడు. ఇదిలా ఉండగా, హృతిక్ రోషన్ చేసిన ఈ ట్వీట్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ కంఫర్మ్ అయినట్టుగా అందరూ భావించవచ్చు. ఎందుకంటే ఆ ట్వీట్లో త్వరలో కలుసుకుందాం అని అన్నాడు హృతిక్. ఈ ఇద్దరూ 'వార్ 2' చిజీస2 సినిమా చేస్తున్నారు అని ఇప్పుడు ఇది అధికారిక కంఫర్మ్ అనుకోవచ్చు. ప్రస్తుతం ఎన్టీఆర్, కొరటాల శివ దర్శకత్వం లో 'దేవర' అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా టైటిల్ కూడా నిన్ననే ప్రకటించారు. ఇందులో సైఫ్ అలీ ఖాన్ విలన్ గా వేస్తున్నాడు.

# మళ్లీ పెళ్లిపై ఆసక్తికర పోస్టులు



నరేష్-పవిత్రల రిలేషన్ షిప్ గురించి తెలిసిందే. ఇద్దరు మీడియాలో హాట్ టాపిక్ అవ్వడం..ఆ జంటని ఉద్దేశించి ఆసక్తికర కథనాలు. ఇలా ప్రతీది కొద్ది రోజులుగా ఆసక్తికరంగా మారింది. 'మళ్లీ పెళ్లి' అంటూ ఇద్దరు ఒకే సినిమాలో పెయిర్ గా నటించడంతో మ్యాటర్ మరింత రంజుగా మారింది. విమర్శలు... వివాదాల నేపథ్యంలో ఇలాంటి టైటిల్ తో సినిమా చేయడం..అందులోనూ ఆ ఇద్దరూ నటించడంతో! మరింత సంచలనంగా మారింది. ఈ చిత్రాన్ని ఎం.ఎస్ రాజు డైరెక్ట్ చేయడం అన్నది మరో ఎత్తుగా మారింది.ది ఇద్దరి వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన స్టోరీనా? లేక సమాజంలో చోటు చేసుకున్న వాస్తవ సంఘటనలు ఆధారంగా చేసుకుని తెరకెక్కించారా? అన్నది ఎటూ తేలని అంశంగా మారింది. వాటన్నింటికి తెర పడాలంటే మే 26వరకూ వెయిట్ చేయాల్సిందే. ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా నరేష్-పవిత్రలు కొన్ని ఆసక్తిర విషయాలు పంచుకున్నారు.ఈ సినిమా చేయడం ఎలా జరిగిందంటే? నరేష్ మాట్లాడుతూ 'నేను స్వయంగా ఎం.ఎస్.రాజు వద్దకు వెళ్లి సినిమా ఫార్ములేట్ చేయమని అడిగాను. ఈ చిత్రం కేవలం కొందరికే పరిమితమయ్యే సినిమా కాదు.వృద్ధాప్యంలో ఒకరికొకరు ఎలా అవసరం అనే కాన్సెప్ట్ ని ఆధారంగా చేసుకుని సినిమా చేసాం. ఇదొక సోషల్ కాన్సెప్ట్. ప్రేక్షకులందరికీ కనెక్ట్ అవుతుంది. సినిమాలో ఎవర్నీ తప్పుగా చూపించలేదు. ఎవర్నీ కించ పరిచే విధంగానూ చూపించలేదు. దీన్ని ఒకథగానే చెబుతున్నాం అని వివరించారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in